శ్రీకృష్ణ ఆలయంకు రూ.50 వేలు శాశ్వత నిధి అందజేత

కమిటీ సభ్యులకు అందజేసిస పెంటకోట విజయ్, అజయ్

విశాలాంధ్ర - మునగపాక : మేజర్ పంచాయతీ మునగపాకలో సంతబయిల శ్రీ కృష్ణ ఆలయం మొదటి వారికోత్సవం సందర్భంగా కర్రి సాయికృష్ణ, గుడి కమిటీ సమక్షంలో పెంటకోట ఆదినారాయణ కుమారులు పెంటకోట విజయ్, అజయ్ దంపతులు శాశ్వత నిధి కింద 50,000 గుడికి విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కర్రీ కోటి,వేగి రామకృష్ణ, శరగడం గణేష్,ఆడారీ సూర్యచంద్ర రావు,ఆడారి గంగ మహేశ్, విల్లూరి సోమినాయుడు, పోలమరిశెట్టి సీతారామరాజు, పెంటకోట శివ గణేష్ పాల్గొన్నారు.

మూడు సెంట్లు ఇల్లు స్థలం, ఇల్లు నిర్మాణానికి రూ.5 లక్షల రూపాయలు ఇవ్వాలని సీపీఐ డిమాండ్

విశాలాంధ్ర - వి. మాడుగుల : మాడుగుల మండలంలో సుమారుగా 1000 మందికి పైగా గత ప్రభుత్వం సెంటున్నరా స్థలాన్ని ఇచ్చి 1,60,000 నగదు ఇచ్చి ఇల్లు నిర్మాణం చేపట్టమని చెప్పియున్న కనీసం మూడు సెంట్లు స్థలం లేకుండా నిర్మాణం చేపట్టడం సాధ్యం కాదని ఇప్పుడున్న టిడిపి ప్రభుత్వం అప్పుడు ప్రతిపక్షంలో ఉంటూ ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. భారత్ కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్‌తో చేస్తూ మాడుగుల మండలంలో గాంధీ బొమ్మ సెంటర్ నుంచి ర్యాలీగా నిర్వహించారు. అనంతరం మండల రెవిన్యూ కార్యాలయం వద్దధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకట రమణ మాట్లాడుతూ సుమారుగా 70 సంవత్సరాలపై నుండి ఎల్.పొన్నవోలు, కూర్మనాథపురం, కూర్మం గ్రామాల్లో ప్రజలు సాగు చేసుకున్న భూమికి పట్టాలు ఇవ్వాలని ఎన్నో సందర్భాల్లో అధికారులు విన్నవించుకున్న నేటికీ కూడా వారికి పట్టా ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు, మాడుగుల మండల కార్యదర్శి సీత బెనము నాయుడు, కన్నయ్యదొర, సూరిబాబు, రవణమ్మ తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నిర్మూలనకు అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలి : జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

విశాలాంధ్ర - అనకాపల్లి కలెక్టరేట్ : పిల్లలందరూ నులిపురుగుల నిర్మూలనకు అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పిలుపునిచ్చారు. సోమవారం జాతీయ నులిపురుగులు నిర్మూలన దినోత్సవం సందర్భంగా అనకాపల్లి పట్టణంలో గల నర్సింగరావుపేట జి.వి.ఎమ్.సి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టరు పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నులిపురుగు నివారణకు అల్బెండజోల్ మాత్రలు తప్పక వేసుకోవాలన్నారు. 1 సంత్సరం నుండి 19 సంవత్సరాల వయసు లోపల ఉన్న విద్యార్థులందరూ ఒక అల్బెండజోల్ మాత్ర వేసుకోవాలని, మాత్రల వలన ఏ విధమైన ఇబ్బందులు ఉండవని, ఒకవేళ ఏవైనా ఇబ్బందులు తలెత్తినా వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. విద్యార్థులు ఎవరైనా స్కూల్ కి రాకపోతే వారికి మరలా ఈ నెల 17వ తేదీన మాత్రలు పంపిణీ చేయాలని తెలిపారు, పిల్లలందరూ అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలన్నారు. నులిపురుగులు సోకిన పిల్లలు, కిశోర బాలలు ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కోకుండా అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని, నులిపురుగు ల వలన రక్త హీనత, పోషకాల లోపం, ఆకలి మందగించడం, కడుపు నొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం వంటివి ఉంటాయని చెప్పారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, చేతులు శుభ్రంగా ఉంచుకోవాలని, మరుగుదొడ్లు ఉపయోగించిన తరువాత చేతులు సబ్బుతో కడగాలన్నారు. రాబోయే రోజుల్లో ఎండలు అధికంగా ఉంటాయని డీ హైడ్రేషను రాకుండా అందరూ తరచూ మంచి నీరు త్రాగాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి. రవి కుమార్, జిల్లా కార్యక్రమ అధికారి డాక్టర్ జె. ప్రశాంతి, జిల్లా విద్యా శాఖ అధికారి అప్పారావు నాయుడు, అనకాపల్లి జి.వి.ఎమ్.సి. జోనల్ కమీషనర్ బి.వి.రమణ, మండల విద్యా శాఖ అధికారి ఎస్ కోటేశ్వరరావు, పాఠశాల హెడ్ మాస్టర్ జి.బ్రాహ్మజీ, విద్యార్థులు పాల్గొన్నారు.

నులిపురుగుల మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర - కే కోటపాడు : మండలంలో అన్ని పాఠశాలల్లోనూ సోమవారం విద్యార్థులకు నులిపురుగుల నివారణ(ఆల్బెండజోల్) మాత్రలు పంపిణీ చేశారు. స్థానిక ఎంపీడీవో సాంబశివరావు ఎంఈఓ 1, 2 కె.సత్యనారాయణ , డివిడి ప్రసాద్ వైద్య సిబ్బంది పాఠశాలల్లో విద్యార్థులకు దగ్గరుండి మాత్రలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ 1 నుండి 19 ఏళ్లలోపు విద్యార్థులకు తప్పనిసరిగా మాత్రలు వేస్తున్నామన్నారు. అంగన్వాడీల్లో నమోదు చేసుకున్న పిల్లలతో పాటు పాఠశాలలకు వెళ్ళని చిన్నారులకు కూడా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

పల్లా ఊరులో వాటర్ ట్యాంక్ రహదారిపై వివాదం

విశాలాంధ్ర - గొలుగొండ : గొలుగొండ మండలం సిహెచ్ నాగపురం పంచాయతీ పల్లా ఊరు గ్రామంలో ఏళ్ల తరబడి ఉన్న వాటర్ ట్యాంక్ కు వెళ్లే రహదారి పై సోమవారం వివాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన వళ్ళా చిన్నబ్బాయి స్థలానికి ఆనుకొని ఉన్న మంచినీటి పథకం ట్యాంకు కు రహదారి లేదు. దీంతో సదరు స్థల యజమాని ని గ్రామస్తులంతా ట్యాంకు కు రహదారి ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో గ్రామ సర్పంచ్ ఎలమంచిలి రఘురామచంద్రరావు మాజీ సర్పంచ్ కొలగాని రామారావు టిడిపి నాయకులు బొప్పన ప్రసాద్ సేనాపతి వరహాలు బాబు గ్రామ పెద్దల సమక్షంలో ట్యాంకు రహదారిపై చర్చించారు. దీంతో భూ యజమాని పల్లా చిన్న తన స్థలానికి తూర్పువైపు మూడు అడుగుల మేర స్థలం ఇచ్చేందుకు అంగీకరించారు. అయితే గ్రామస్తులు రామాలయం ఆనుకొని ఉన్న పడమర వైపు ప్రాంతాన్ని ఆనుకొని రహదారికి స్థలాన్ని ఇవ్వాలని కోరడంతో స్వల్ప వివాదం చోటుచేసుకుంది. దీంతో కృష్ణ దేవి పేట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని సమస్యను సద్దుమణిగించి రెవెన్యూ అధికారుల వద్ద ఈ సమస్య పరిష్కరించుకోవాలని సూచించారు. దీంతో గ్రామస్తులంతా గొలుగొండ తాసిల్దార్ పి శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేశారు.

పారిశుద్ధ్య పనులు

విశాలాంధ్ర - యస్.రాయవరం : మండలంలో రేవు పోలవరం, కొత్త రేవుపోలవరం గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టారు .బుధవారం జరిగే జాతర సందర్భంగా ఎంపిడిఓ సత్యనారాయణ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు పారిశుధ్య పనులు చేశారు .సముద్ర తీరంలో జెసిబి తో చెత్త చెదారం తొలగించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లే లోవరాజు, మాజీ సర్పంచ్ కొవిరి బంగారి, టిడిపి నాయకులు కోడ లోవరాజు, అడవిరాజు తదితరులు పాల్గొన్నారు.

తడి చెత్త - పొడి చెత్తను వేరు చేయుటపై స్పెషల్ డ్రైవ్

విశాలాంధ్ర - యలమంచిలి : పురపాలక సంఘ పరిధిలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ కార్యక్రమంలో భాగంగా చైర్పర్సన్ ఆదేశాల మేరకు యలమంచిలి పట్టణంలో అన్ని వార్డుల నందు తడి చెత్తను పొడి చెత్తను వేరు చేయు కార్యక్రమంపై ప్రతిరోజు మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, శానిటరీ సిబ్బంది, వార్డుల్లో ప్రతి ఇంటింటికి వెళ్లి తడి చెత్త పొడి చెత్త వేరు చేయుట, పొడి చెత్తను ప్రతి ఇంటి నుండి బుధవారం, శనివారం మాత్రమే మున్సిపల్ వర్కర్ కు ఇవ్వవలసినదిగా గత వారం రోజులుగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని అన్నారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టుగా ఎన్టీఆర్ కాలనీలో ఈ కార్యక్రమాన్ని చేపట్టి విజయవంతం చేయడం జరిగిందని అన్నారు. మిగతా వార్డులో కూడా ఈ కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా చేపట్టాలని తెలిపారు. అలాగే ప్రతిరోజు చైర్పర్సన్, కమిషనర్ స్వయంగా ఒక వార్డులో పర్యటించి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ గ్యారేజ్ వద్ద జరిగిన ఈ సమావేశంలో చెత్తను సేకరించే విషయమై వర్కర్లకు తగు సూచనలు అందించడం జరిగిందని ప్రజల సహకారంతోనే ఇటువంటి కార్యక్రమాలను విజయవంతం చేయగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బిజెయస్ ప్రసాద్ రాజు, సానిటరీ ఇన్స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, శానిటరీ సెక్రెటరీలు, మేస్త్రి లు, మున్సిపల్ వర్కర్లు పాల్గొన్నారు.

మాఘ పౌర్ణమి జాతరకు సర్వం సిద్ధం..భారీ పోలీసు బందోబస్తు

విశాలాంధ్ర - యస్.రాయవరం : ఈనెల 12వ తేదీన మండలంలో సముద్ర తీర ప్రాంతం రేవు పోల వరం గ్రామంలో మాఘ పౌర్ణమి జాతరకు ఏర్పాట్లు చేస్తున్నారు .ప్రతి సంవత్సరము మాఘమాసంలో పౌర్ణమి నాడు రేవు పోలవరం తీరంలో భారీ జాతర జరుగుతుంది .ముఖ్యంగా పౌర్ణమి నాడు ఉదయం నుండి భక్తులు వచ్చి పుణ్య స్థానాలు ఆచరిస్తారు. నర్సీపట్నం, ఎలమంచిలి, తుని ,కోటవురట్ల తదితర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి పుణ్య స్నానాలు చేసి దగ్గర్లో ఉన్న కొండపై వెలిసి ఉన్న లక్ష్మీ మాధవ స్వామిని దర్శించుకుంటారు .ముందస్తుగా మండల అధికారులు ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా గ్రామస్తుల సహకారంతో ఆలయ నిర్వాహకులతో ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరుగుతుంది. మహిళ భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలుపుతున్నారు. ఇప్పటికే మరుగుదొడ్లు విశాఖపట్నం నుండి బయో మరుగుదొడ్లను తీసుకొస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. 12వ తేదీన జాతర కావడంతో 11 తేదీన అర్ధరాత్రి నుండే భక్తులు రావడం మొదలవుతుంది. సముద్రంలో భక్తులు ముందుకు వెళ్లకుండా గజ ఈతగాళ్లు ఏర్పాటు చేస్తున్నారు. వచ్చే భక్తులు తమ వాహనాలను నిలిపేందుకు సాయి మెరైన్ ఆక్వా పరిశ్రమ వద్ద ప్రత్యేక స్థలాన్ని సిద్ధం చేశారు.

ఆర్టీసీ ప్రత్యేక బస్సులు : జాతర సందర్భంగా నర్సీపట్నం ఆర్టీసీ డిపో నుంచి సుమారు 35 బస్సులను రేవు పోలవరం కు నడపడం జరుగుతుందని ఎలమంచిలి నర్సీపట్నం నుంచి కొన్ని బస్సులు మిగతా బస్సులు అడ్డరోడ్డు నుంచి బయలుదేరుతాయని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

భారీ బందోబస్తు : జాతర సందర్భంగా భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామని సి ఐ ఎల్ రామకృష్ణ తెలిపారు .నర్సీపట్నం డి.ఎస్.పి పోతిరెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నలుగురు సీఐలు పదిమంది ఎస్ఐలు, 210 మంది సిబ్బంది విధుల్లో ఉంటారన్నారు. ఎటువంటి దొంగతనాలు జరగకుండా క్రైమ్ టీం ,ట్రాఫిక్ సమస్య లేకుండా ఎక్కడికక్కడ ట్రాఫిక్ సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నామని సీఐ వెల్లడించారు.

నులిపురుగుల నిర్మూలనకు అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలి

విశాలాంధ్ర - మునగపాక : పిల్లలందరూ నులిపురుగుల నిర్మూలనకు అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని ఎంపీడీవో ఎం.ఉషారాణి పిలుపునిచ్చారు. సోమవారం జాతీయ నులిపురుగులు నిర్మూలన దినోత్సవం సందర్భంగా మునగపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీఓ ఉషారాణి పాల్గొన్ని విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు వేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నులిపురుగు నివారణకు అల్బెండజోల్ మాత్రలు తప్పక వేసుకోవాలన్నారు. 1 సంత్సరం నుండి 19 సంవత్సరాల వయసు లోపల ఉన్న విద్యార్థులందరూ ఒక అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని, మాత్రల వలన ఏ విధమైన ఇబ్బందులు ఉండవని,ఒకవేళ ఏవైనా ఇబ్బందులు తలెత్తినా వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. నులిపురుగులు సోకిన పిల్లలు, కిశోర బాలలు ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కోకుండా అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని అన్నారు.పిహెచ్సి వైద్యాధికారిణి డాక్టర్ బి.దుర్గా ప్రవళిక మాట్లాడుతూ చిన్నపిల్లల్లో నులిపురుగులు వల్ల అనేక వ్యాధుల సంభవిస్తాయని, ఆల్బెండ జోల్ మాత్రలు ఆరు నెలలకు ఒకసారి తప్పనిసరిగా వేసుకోవాలని ఆమె తెలిపారు. వాటిని నివారించేందుకు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, చేతులు శుభ్రంగా ఉంచుకోవాలని, మరుగుదొడ్లు ఉపయోగించినతరువాత చేతులు సబ్బుతో కడగాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పీహెచ్సీ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినం

విశాలాంధ్ర - మాకవరపాలెం : సోమవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహించడంజరిగింది. మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యంలో ఉన్న పాఠశాలల్లోను, జూనియర్ కళాశాలల్లోనూ విద్యార్థులందరికీ అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయడమైనది. ఉపాధ్యాయులు, ఆరోగ్య శాఖ సిబ్బంది, మెడికల్ ఆఫీసర్ మరియు మండల విద్యాశాఖ అధికారి 2 పి ఎస్ ఎన్ మూర్తి స్వయంగా పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను వేసి తగిన సూచనలు చేసారు.ఈ సందర్భంగా మాకవరపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జరిగిన కార్యక్రమంలో వైద్యాధికారి శ్రీమతి సీతామహాలక్ష్మి మాట్లాడుతూ రక్తహీనత వంటి వ్యాధులను అరికట్టడానికి, పిల్లలందరూ ఆరోగ్యంగా పెర గటానికి ఈ అల్బెండజోల్ మాత్రలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన మండల విద్యాశాఖ అధికారి పి ఎస్ ఎన్ మూర్తి మాట్లాడుతూ.విద్యార్థులందరూ ఆరోగ్యంగా ఉండాలంటే తప్పకుండా ఈ మాత్రలను ప్రతి ఆరు నెలలకు ఒకసారి వేసుకోవాలని,దీనివలన జీర్ణ వ్యవస్థలో ఉన్న నులిపురుగులను నిర్మూలన చేయవచ్చని సూచించారు. అనంతరం అన్ని తరగతులలోని విద్యార్థులకు ఈ మాత్రలను పంపిణీ చేసి మాత్రలను మింగకుండా చప్పరించాలని ఆరోగ్యశాఖ సిబ్బంది తగిన సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి అచ్యుతరామయ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రమేష్, ఉపాధ్యాయులు, ఎం యన్ యమ్, ఆశా తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఉన్న కోటేశ్వరావుని మాజీ ఎమ్మెల్యే అదీప్‌రాజ్ పరామర్శ

విశాలాంధ్ర - సబ్బవరం : మండలంలోని ఆరిపాక గ్రామపంచాయతీ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు , మాజీ ఎంపీటీసీ మల్ల కోటేశ్వరరావు కొంతకాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతున్నారు.ఆ విషయం తెలుసుకున్న పెందుర్తి సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ సోమవారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించడం జరిగింది. అయినా ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు . మీరు ధైర్యంగా ఉండాలని వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని అదీప్ రాజు వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆరిపాక సర్పంచ్ సురేష్ రాజ్, మాజీ జడ్పిటిసి సభ్యులు కోటన్న రాము , మాజీ ఎంపీపీ ముత్యాల నాయుడు , గాలి భీమవరం సర్పంచ్ రాజేష్, కోటిన్ నాయుడు, మల్ల బాలాజీ, టెక్కలిపాలెం మాజీ సర్పంచ్ కొటాన్ వెంకటరమణ, కో ఆపరేటివ్ మాజీ వైస్ చైర్మన్ బొడ్డేటి మహాలక్ష్మి నాయుడు, ఎన్ పి రాజు బండారు రమణ ,పొలమారశెట్టి అప్పన, సరగడం రామారావు, శరగడం నగేష్ , పెందుర్తి వైస్ ఎంపీపీ చిరికి దేవుడు, ఆరిపాక గ్రామం వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గూటూరు శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పాయకరావుపేట : తెలుగుదేశం పార్టీ నాయకులు గూటూరు శ్రీనివాస రావు జన్మదిన వేడుకలు పాయకరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయన అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి గూటూరు శ్రీనివాసరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పేదలకు పాలు, పళ్ళు, రొట్టెలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నెలవర్తి అర్జున్, మారెళ్ళ దుర్గాప్రసాద్ (ఎంపీ), పల్లా ప్రసాద్, తాటిపాక లోవరాజు, ముక్కుడుపల్లి దాసు తదితరులు పాల్గొన్నారు.

పప్పు శెట్టిపాలెం పంచాయతీలో నిధులు దుర్వినియోగం వాస్తవమే

ఎంపీడీవో మేరీ రోజ్

విశాలాంధ్ర - గొలుగొండ : గొలుగొండ మండలం పప్పు శెట్టిపాలెం పంచాయతీ శివారు గ్రామమైన జమ్మాదేవిపేటలో కమ్యూనిటీ భవనం పేరుతో సర్పంచ్ భర్త రామకృష్ణ నాయుడు దుర్వినియోగం చేశారని గ్రామస్తులు ఫిర్యాదుపై విచారణ చేసిన అధికారులు నిధులు దుర్వినియోగం చేసినట్లు నిర్ధారణ కావడంతో నిధులు రికవరికి ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామని ఎంపీడీవో మేరీ రోజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓ పిఆర్డి కొరుప్రోలు శ్రీనివాసు పంచాయతీ సర్పంచ్ మాకిరెడ్డి విజయలక్ష్మి పంచాయతీ కార్యదర్శులు రఘు రమణ పంచాయతీరాజ్ శాఖ జై ఢిల్లీశ్వరి మాజీ సర్పంచ్ బెల్లపు కొండలరావు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - యలమంచిలి : 33/11 కెవి యలమంచిలి సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి రాంబిల్లి రూరల్ ఫీడర్ సంబంధించి లైన్ నిర్వహణ పనులు (ఆర్.డి.ఎస్.ఎస్) నిమిత్తం మంగళవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సోమలింగపాలెం, కట్టు పాలెం, రామారాయుడుపాలెం, యలమంచిలి వ్యవసాయ కనెక్షన్‌లు, యర్రవరం వ్యవసాయ కనెక్షన్‌లు, కొత్తపాలెం వ్యవసాయ కనెక్షన్‌లు ఏరియాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని అన్నారు. అవకాశం ఉన్న చోట ఉదయం 2 గంటల నుండి ఉదయం 10 గంటల వరకు, సాయంత్రం 5 గంటల సాయ ంత్రం 6 గంటల వరకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ లకు విద్యుత్ సరఫరా విద్యుత్ ఈఈ కె.రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు.

నులిపురుగులు నివారణ మాత్రలు వేసుకోవాలి

విశాలాంధ్ర- సబ్బవరం : నులిపురుగుల మాత్రలు వేసుకుని రక్తహీనతకు దూరం కావాలని విద్యార్థులకు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి. సీతాలక్ష్మి సూచించారు. జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా మండలంలోని స్థానిక డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ బి. సీతాలక్ష్మి సోమవారం కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు స్వయంగా నులిపురుగుల మాత్రలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నులిపురుగులు ప్రమాదకరమని, వాటివల్ల రక్త హీనతతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని అన్నారు. నులిపురుగుల నియంత్రణ చాలా కీలకమైన అంశమన్నారు. ఒకటి నుంచి 19 సంవత్సరాల వయస్సులోపు కలిగిన పిల్లలందరూ తప్పనిసరిగా నులిపురుగు నివారణా మాత్రలు వేసుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, మలవిసర్జన కొరకు బహిర్గత భూముల్లో వెళ్ళరాదని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పి హెచ్సి సిబ్బంది సూపర్వైజర్ జి. రాంబాబు, ఎంఎల్ హెచ్‌పి కే.శాంతకుమారి, ఆశా సహకారంతో సుమారు 357 మంది విద్యార్థులకు మధ్యాహ్నం భోజన అనంతరం ఆల్బెండజల్ మాత్రలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల కామర్స్ లెక్చరర్ బి.లక్ష్మి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గణేష్ లెక్కల, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మహిళ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నిక ఏకగ్రీవం

విశాలాంధ్ర - పాయకరావుపేట : మండలంలోని పాల్మాన్ పేట శ్రీ రామాంజనేయ మహిళ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నిక ఏకగ్రీవం అయినట్లు ఎన్నికల అధికారి, మత్స్యశాఖ అభివృద్ధి అధికారి టి.నాగమణి తెలిపారు. మొత్తం 195 మంది సభ్యులు ఉన్న సంఘంలో 42 పాల్గొన్నారు. 7గురు డైరెక్టర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం ప్రెసిడెంట్‌గా కందాల లక్ష్మి, వైస్ ప్రెసిడెంట్‌గా గరికిన దొండెమ్మ, డైరెక్టర్లుగా గరికిన రాణి, ముత్తి నూకరత్నం, గోసల మంగ, గోసల సత్యవతి, గవల భారతి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు నాగమణి తెలిపారు. ఎన్నికైన వారికి నియామక పత్రాలు అందజేశారు. ఎన్నికల సహాయకులుగా జే.పూర్ణిమ, వై. లహరి, సత్యనారాయణ వ్యవహరించారు. ఏకగ్రీవమైన కమిటీ సభ్యులను టిడిపి నాయకులు మైలపల్లి అశోక్ చక్రవర్తి ఘనంగా సన్మానించారు.

గోవాడ సుగర్స్ కార్మి కులు, కర్షకుల కష్టాలు తీరేదెన్నడు..?

రైతులతో కలిసి కర్మాగారం నందలి పరిస్థితులను పరిశీలించిన చోడవరం జనసేన పార్టీ ఇంచార్జ్ పివిఎస్ఎన్ రాజు

విశాలాంధ్ర - చోడవరం : చోడవరం చక్కెర కర్మాగారానికి ప్రస్తుత సీజన్లో చెరకు సప్లై చేస్తున్న రైతులు పడుతున్న కష్టాలను గత 15 రోజుల నుండి రైతుల ద్వారా తెలుసుకుంటున్న చోడవరం జనసేన పార్టీ ఇంచార్జ్ పివిఎస్ఎన్ రాజు సోమవారం పార్టీ నాయకులు, రైతులతో కలిసి కర్మాగారాన్ని సందర్శించారు. ఫ్యాక్టరీ కి సంబంధించిన అన్ని విభాగాల్ని సందర్శించి అక్కడ ఉన్న పరిస్థితుల్ని అలాగే రైతుల పడుతున్న ఇబ్బందుల్ని క్షేత్ర స్థాయిలో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు తాము కష్టపడి పంట పండించుకుని ఫ్యాక్టరీకి తీసుకురావడానికి అవసరమైన అనుమతులు ఫ్యాక్టరీ నుండి సక్రమంగా ఇవ్వడం లేదని, దీని మూలంగా తాము తీవ్రంగా కష్టాలు పడుతున్నామని , సమయానికి పర్మిట్లు ఇవ్వకపోవడం వలన చెరుకు యొక్క రస నాణ్యత దెబ్బతిని, తమకు నష్టం వస్తుందని తెలియజేశారు. వ్యవసాయ కూలీలు రవాణా ఖర్చులు పెరిగిపోయాయని, నష్టాలు పాలు అవుతున్నామని ఫ్యాక్టరీలో ఇదే పద్ధతి కొనసాగితే, వచ్చే ఏడాది చెరకు సాగు చేయలేమని తెలిపారు. చెరకు రైతులు కష్టాల్ని చూసి చలించిన పివిఎస్ఎన్ రాజు రైతులకు సంబంధించిన అన్ని ఇబ్బందుల్ని కర్మాగారం ఎండి తో మాట్లాడి సత్వరమే వీటిని పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కూటమి ప్రజా ప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి గార్లను కలిసి ఈ ఫ్యాక్టరీ ఆధునికరణకు ఇథనాల్ ప్లాంట్ ఏర్పాటు చేయడం ద్వారా రైతులను అదుకొంటామని తెలిపారు. అలాగే రైతులకు కష్టాలకు తాము ఎప్పుడూ అండగా ఉంటామని, అలాగే ఫ్యాక్టరీ యాజమాన్యం పూర్తిస్థాయిలో రైతులను ఆదుకోవాలని, వారికి భరోసాగా ఉండాలని, వారు కష్టాల పట్ల సానుకూలంగా స్పందించాలని తెలుపుతూ ఫ్యాక్టరీ యాజమాన్యం రైతులు పట్ల సరైన రీతిలో స్పందించడం లేదని తాను అభిప్రాయపడుతున్నాను అన్నారు. రైతుల కష్టాలను చూసి తన మనసు తీవ్ర ఆవేదనకు గురైందని , యాజమాన్యం సత్వరమే రైతుల ఇబ్బందులు పరిష్కరించకపోతే తాను కూడా గట్టిగా స్పందించాల్సి వస్తుందని, ఫ్యాక్టరీ ఆవరణలోనే తాను దీక్ష కు కూర్చోవాల్సి వస్తుందని కర్మాగారం యాజమాన్యాన్ని హెచ్చరించార్ను. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు అల్లం రామ అప్పారావు గూనూరు మూలు నాయుడు,బలిజ మహారాజు, కర్రి రమేష్ మంగా శ్రీను, ఆడారి నాయుడు, పీలా మహేష్, దాడి అప్పారావు,ముద్దుర్తి శంకర్, నాగిరెడ్డి శ్రీను, డోకల మోహన్, టి.మహేష్, సురేష్, జనార్ధన్, పోతల అప్పారావు,లొట్ల శివ, చింతల కిషోర్ రైతులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనకాపల్లి
పేజి : 2
మంగళవారం 11, ఫిబ్రవరి 2025

ప్రాణ రక్షణ కల్పించాలంటూ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

విశాలాంధ్ర - పాయకరావుపేట : ప్రాణ రక్షణ కల్పించాలంటూ మండలంలోని కుమారపురం గ్రామానికి చెందిన నీలాపు హేమలత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. గ్రామంలో తన ఇంటికి వెళ్లే రహదారిని గ్రామానికి చెందిన కొందరు ఐరన్ మెష్ వేసి మూసి వేస్తున్నారని, దీనిపై నిలదీయగా తమ కుటుంబ సభ్యులపై గునవంతో దౌర్జన్యానికి దిగుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దౌర్జన్యానికి పాల్పడిన వారి నుంచి తమకు ప్రాణ రక్షణ కల్పించాలని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు నీలాపు హేమలత తెలిపారు.

మునగపాక పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

- సైబర్ నేరాల పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని,ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ప్రధాన కూడళ్ల వద్ద ఇతర ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - మునగపాక : మునగపాక పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతిని సమీక్షించి, అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,నేరాలపై విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. గంజాయి అక్రమ రవాణాను నియంత్రించేందుకు,రవాణా మార్గాల్లో ఆకస్మిక తనిఖీలు (డైనమిక్ చెకింగ్) నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అసాంఘిక కార్యకలాపాలను నిరోధించేందుకు,ప్రధాన కూడళ్ల వద్ద మరియు ఇతర కీలక ప్రదేశాల్లో సీసీటీవీ కెమెరాలను ప్రజల సహకారంతో ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని,ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా ట్రాఫిక్ నియంత్రణను కఠినతరం చేయాలని తెలిపారు. స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసుల సీడీ ఫైళ్లను పరిశీలించి,వాటి పురోగతిపై అధికారులను ప్రశ్నించారు. స్టేషన్ ప్రాంగణంలో ఉన్న సీజ్ చేసిన వాహనాల వివరాలు తెలుసుకుని, వాటికి సంబంధిత కేసుల వివరాలను ట్యాగ్ చేయాలని ఆదేశించారు. రౌడీ షీటర్లు మరియు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలని, వారు ప్రస్తుతం ఏ పనులు చేస్తున్నారో గమనించాలని సూచించారు. దొంగతనాలు మరియు ఇతర నేరాలను అరికట్టేందుకు గస్తీ విధానాన్ని పునర్వ్యవస్థీకరించాలని, రాత్రిపూట గస్తీని మరింత పటిష్టంగా నిర్వహించాలని ఆదేశించారు. స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో తరచూ సందర్శించి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ వళ్లెం.విష్ణు స్వరూప్, యలమంచిలి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.ధనుంజయరావు, మునగపాక ఎస్సై పి. ప్రసాదరావు,సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణ ఆలయ మొదటి వార్షికోత్సవం

విశాలాంధ్ర - మునగపాక : మండల కేంద్రమైన మునగపాకలో సంతబయిల ప్రాంగణంలో శ్రీకృష్ణ ఆలయ మొదటి వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్, మునగపాక గ్రామ సర్పంచ్ దిమ్మల అప్పారావు తదితరులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఏర్పాటుచేసిన అన్న సమారాధనకు భక్తులు భారీగా హాజరై స్వామి వారి తీర్థ ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మాఘ పౌర్ణమి ఏర్పాట్లు పరిశీలించిన డీఎస్పీ

విశాలాంధ్ర - రాంబిల్లి : రాంబిల్లితో పాటూ మండలంలో గల సముద్ర తీర ప్రాంతాల్లో ఈ నెల 12 జరగబోయే మాఘపౌర్ణమి జాతర,స్నానాలకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని పరవాడ డీఎస్పీ విష్ణు స్వరూప్ ఆదేశించారు. తీరంలో జాతర జరిగే ప్రదేశాన్ని సోమవారం డీఎస్పీ సందర్శించారు. లక్షకు పైగా భక్తులు వచ్చే అంచనాఉన్నందున్న ట్రాఫిక్ క్లియరెన్స్ ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. వచ్చిన ప్రతి ఒక్కరూ తీరంలో స్నానాలు ఆచరిస్తారు కాబట్టి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. లోపలకి వెళ్లకుండా అప్రమత్తం చేస్తూగజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలన్నారు. అలాగే జేబుదొంగలపై నిఘా పెట్టాలన్నారు. అన్ని ప్రాంతాలవారికీ ఆర్టీసీ బస్సు సర్వీసులు అందేలా సమన్వయం చేయాలన్నారు. ఈ పర్యటనలో రాంబిల్లి సీఐ నర్సింహరావు, మెరైన్ సిఐ సింహాద్రి నాయుడు,ఫైర్ సిఐ డి.రాంబాబు,తాశీల్దార్ శ్రీనివాసరావు, ఎంపిడిఓ జయ మాధురి,తదితర సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు

సంతబాయల శ్రీకృష్ణ ఆలయం ప్రాంగణంలో చేతి బోర్‌కు మరమ్మతులు

విశాలాంధ్ర - మునగపాక : మండల కేంద్రమైన మునగపాకలో సంతబయల శ్రీకృష్ణ ఆలయ ప్రాంగణంలో వున్న చేతి బోర్ పాడైపోవడంతో ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందని గ్రామ 11వ వార్డు సభ్యులు విల్లూరి నాయుడు తెలిపారు. ప్రజలకు తాగునీటి కోసం ఏటువంటి ఇబ్బందులు లేకుండా చేతి బోర్ మరమ్మతు పనులు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాలాంధ్ర తంపర మూల సంఘం ప్రెసిడెంట్ శరగడం జగన్,పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

పిల్లలు ఆరోగ్యం కోసం నులిపురుగు మాత్రలు

విశాలాంధ్ర - అచ్యుతాపురం : నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రలు మింగిస్తే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని వైద్యాధికారిని మానస అన్నారు . జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం హరిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు మింగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో పేగు పురుగుల భారం , సంబంధిత వ్యాధులను తగ్గించడానికి జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం రెండు రౌండ్లలో నిర్వహిస్తారన్నారు . దీనివల్ల పిల్లలలొ రక్తహీనతను నివారించవచ్చని, శారీరక మానసిక ఆరోగ్యం పెంపొందించుకోవచ్చునన్నారు. ఈ కార్య క్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీపాద రవి, ఆరోగ్య విస్తరణ అధికారి ఎస్ శ్రీనివాస్, ఆరోగ్య బోధకులు ఏ రామలక్ష్మి, ఆరోగ్య పర్యవేక్షకులు సునీత, ఉపాధ్యాయులుగాంధీ, అనురాధ, హైమావతి, రమణి, నిషా, ఏఎన్ఎం వరలక్ష్మి, ఆశ కార్యకర్తలు మంగమ్మ, శ్యామల పాల్గొన్నారు.

ఘనంగా ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర - మాకవరపాలెం : సోమవారం తామరం గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట ఘనంగా జరిగింది. అనంతరం ఆలయాన్ని నిర్మించడంలో కీలకమైన పాత్ర వహించడం వలన గ్రామ సర్పంచ్ చెల్లా రత్నం హరిబాబు దంపతులను సత్కరించిన అభయాంజనేయ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

పరవాడలో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయాలి

సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి డిమాండ్

విశాలాంధ్ర - పరవాడ : పరవాడలో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేసారు. పరవాడలో సోమవారం జరిగిన సీఐటీయు సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఐదు సంవత్స రాలుగా పరవాడలో ఈఎస్ఐ ఆసుపత్రిని అద్దెకి తీసుకొని కేవలం ఒక్కరోజు కూడా తెరవకుండా అద్దె చెల్లిస్తూ వచ్చారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, ఈఎస్ఐ అధికారులు వెంటనే పరవాడలో ఈఎస్ఐ డిస్పెన్సరీ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని కోరారు. ముఖ్యంగా వేలాదిమంది కార్మికులు ఫార్మాసిటీల్లో పనిచేస్తున్నారని ఎవరికి ఏ అనారోగ్యం వచ్చినా, ప్రమాదానికి గురైనా విశాఖపట్నం వెళ్ళవలసి వస్తోందని, తక్షణమే ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు కి స్థానిక ఎమ్మెల్యే కృషి చేయాలని గనిశెట్టి డిమాండ్ చేశారు. ఆసుపత్రి ఏర్పాటు కోసం ఎమ్మెల్యేకి వినతి పత్రం ఇచ్చి ఆరు నెలలు కాస్తున్నా ఇప్పటికే కనీస చర్యలు చేపట్టలేదన్నారు. ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని గనిశెట్టి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నీటిపల్లి అప్పల నాయుడు, పెంద్యాల రమణ, దొడ్డి అప్పారావు, గొర్లి సన్యాసిరావు, సిద్ధినాతి అప్పారావు, ఎన్ తాతారావు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - మునగపాక : పెద్దాపురం నియోజకవర్గంలో ఉభయ గోదావరి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమం లో భాగంగా, సామర్లకోటలో సోమ వారం ఇంటింటా ప్రచారం టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి,పెద్దాపురం నియోజవర్గ ఎన్నికల పరిశీలికులు కర్రి సాయికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి పేరబత్తుల రాజశేఖర్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సామర్లకోట పట్టణ అధ్యక్షుడు కుమార్ స్వామి,క్లస్టర్ ఇన్‌చార్జ్ బదుగు శ్రీకాంత్, కాంతె బాబు,సోమేశ్వరరావు,బి.బాలకృష్ణ,9వ వార్డు ఇన్‌చార్జ్ సౌదామని,గంగాధర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ స్వామి వారి పసిడి కలశా సహిత యంత్ర ప్రతిష్టా మహోత్సవం

విశాలాంధ్ర- సబ్బవరం : మండలంలోని, చినవంగలి గ్రామంలో మాఘ శుద్ధ త్రయోదశి సోమవారం పునర్వసు నక్షత్రయుక్త మేష లగ్నమందు సోమవారం ఉదయం గం.11.06 ని?లకు శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ స్వామి వారి పసిడి కలశ సహిత విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం ఉత్సవ కమిటీ నిర్వాహకులు గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో నిర్వహించారు. సోమవారం ఉదయం రవితేజ శర్మ పంతులు ఆధ్వర్యంలో గోపూజ, నవరత్న న్యాసము, పీఠ పూజ, కూష్మాండబలి, కుంభం, మంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్చంణములు, యాగశాల మరియు ఆలయ ప్రదక్షిణ చేసి పసిడి కలశ స్థాపన, యంత్ర స్థాపన, విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమము నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుండి భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.భక్తులు ,గ్రామ ప్రజలు అత్యధిక సంఖ్యలో ప్రతిష్ట పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని స్వామి వారి ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గవర రాజు, పొట్నూరి అప్పారావు, ముదుపాక శంకరరావు, జెట్టి ప్రసాద్, గవర శ్రీను, జెట్టి హేమంత్, జెట్టి సోమేశ్వరరావు, కంద అప్పలస్వామి, జెట్టి అప్పారావు, జెట్టి వాసు, కంద అప్పలస్వామి గొర్లి ఎల్లాజీ, పి.ప్రసాద్ గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.